# ఆఫీసు ఆస్తి

"ఇదుగోండి సార్ మీ ఢిల్లీ టిక్కట్టు, జెట్ ఎయిర్ లైన్స్ వాళ్ళది" అని ఒక టిక్కట్టూ, ఒక ట్రావెల్ బ్యాగ్ శ్రీహరి టేబిల్ మీద పెట్టాడు పీ. ఆర్.వో విశ్వనాథం

"మనం ఎప్పుడూ 'ఇండియన్ ఎయిర్‌లైన్స్' లో వెళ్ళాలి కదోయ్, ఈ టిక్కట్టెందుకు తెచ్చావు? ఈ బ్యాగేమిటి?"

"ఇండియన్ ఎయిర్‌లైన్స్ వాళ్ళ సర్వీస్ గురించి మీకు తెలియనిదేముంది సార్, ఆ ఉద్యోగులెప్పుడూ ఏదో ఒక మిషపై సమ్మె చేస్తారు. సమ్మె లేనప్పుడు ఏ మినిష్టర్ మూలాన్నో ఫ్లైట్లు లేటవుతుంటాయి. జెట్ వాళ్ళ సర్వీసు బాగుంటుంది. వారిచ్చే భోజనమూ, డ్రింక్స్ బాగా ఎంజాయ్ చేయవచ్చు. వారి చార్జి కూడా "ఇండియన్ ఎయిర్‌లైన్స్" వాళ్ళంతే మూడొందలు ఖరీదు చేసే ఈ బ్యాగు ఫ్రీ కూడానూ"

శ్రీహరి ఆఫీసు పనిమీద హైద్రాబాదు నుంది ఢిల్లీ వెళ్ళొచ్చాడు. అతని
"జెట్ఎయిర్‌లైన్స్" వాళ్ళ సర్వీసు చాలా నచ్చింది. వాళ్ళిచ్చిన ట్రావెల్ బ్యాగ్ మరీ నచ్చిం
అది తన రెండో అల్లుడికిచ్చేశాడు. తన కూతురు చాలా సంతోష పడింది. ఈ ప్రయాణ
వల్ల టి.ఎ., డి.ఎ. కూడా బాగా గిట్టుబాటయింది.

ఆర్నెల్ల తర్వాత ఆడిట్ వాళ్ళొచ్చారు. టి.ఇ. బిల్లు తనిఖీ చేశారు. సెంట్రల్ ఆఫీస
ఆమోదించిన ఎయిర్‌లైన్స్‌లో కాకుండా "జెట్ ఎయిర్‌లైన్స్"లో వెళ్ళినందుకు శ్రీహరి
సంజాయిషీ అడిగాడు ఆడిటరు రంగనాధం.

అతను పీ. ఆర్. వో విశ్వనాధం పై నెపం వేశాడు.

"జెట్ ఎయిర్ లైన్స్ ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ప్రైవేట్ ఎయిర్ లైన్. వా
సర్వీసు బాగుంటుంది. ఫ్లైట్లు టైముకి నడుస్తాయి. సీట్లు కంఫర్టబుల్ గా వుంటాయ
వారి చార్జీల్లో భేదం లేదు మారుతున్న ప్రభుత్వ నీతితో పాటు మనం కూడా మారాలి కా
ఎప్పుడో చేసిన రూల్సు పట్టుకుని, అవే పాటించాలంటే ఎలా కుదురుతుంది?" విశ్వనాధ
సంజాయిషీ ఇచ్చాడు.

"సెంట్రల్ ఆఫీసు ఆమోదించని, అనుమతించని ఎయిర్‌లైన్స్ టిక్కట్లు ఆఫీస
డ్యూటీకి చెల్లవు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసరుగా మీరు ఈ ముఖ్యమైన నిబంధనన
ఉల్లంఘించారు. దీనికి మీదే బాధ్యత" శ్రీహరి ద్వారా బాగా "ట్రీట్" చేయబడిన రంగనాధ
అభిప్రాయ పడ్డాడు.

విశ్వనాధానికి ఉక్రోషం వచ్చింది.

"అవునండీ, ఆ టిక్కట్టు బుక్ చేసినంత మట్టుకు నా బాధ్యతే. కాదనను, కా
ఆ టిక్కట్టుపై ప్రయాణించిన ఆఫీసరుదేం బాధ్యత లేదా? టి.ఎ., డి.ఎ.తో పాటు దాదా
మూడు వందల రూపాయల ట్రావెల్ బ్యాగ్ ఉచితంగా పొంది, తన రెండో అల్లుడికిచ్చి
నాపై ఆఫీసరుది పొరపాటు కాదా?"

రంగనాధం ఉలిక్కి పడ్డాడు.

"మధ్యలో ట్రావెల్ బ్యాగేమిటి?"

"జెట్ ఎయిర్‌లైన్ వాళ్ళు ఆ టిక్కట్టుపై ట్రావెల్ బ్యాగు ఫ్రీగా ఇచ్చారు"

వారం రోజుల తర్వాత పై కేసులో నిబంధనలు ఉల్లంఘించినందుకు విశ్వనాధాని
నిబంధనలు ఉల్లంఘించడమే కాకుండా, ఆఫీసు ఆస్తిని(ట్రావెల్ బ్యాగ్)తన స్వంతాని
ఉపయోగించుకున్నందుకు శ్రీహరికీ, వారి సంజాయిషీ కోరుతూ సెంట్రల్ ఆఫీసు నుం
శ్రీ ముఖాలు అందాయి.

ఇంతకీ వాళ్లది తప్పేనంటారా? మీ ఆఫీసులో ఇలా కాక వేరే విధంగా అవుతుంద
నాక్కాస్త చెప్పరూ!

ప్లీజ్!